నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
suryachitramagazine@gmail.com
శుక్రవారం మే 9 2025




# నా చెప్పులే వారికి సమాధానం

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 9 2025



# నా చెప్పులే వారికి సమాధానం

ఈ మధ్య సినిమావాళ్ళపై పొలిటికల్ నాయకులు సెటైర్‌లు వెయ్యడం... వాళ్ళను కామెంట్లు చేయడం చాలా కామన్ అయిపోయింది. కామన్ ఏంటి అదో ఫ్యాషన్‌లా భావిస్తున్నారు. ఎవరి ప్రొఫెషన్ వారిది. ఎవరి గొడవవారిది. దొరికితే దొంగ దొరక్కపోతే దొరలాగా వ్యవహరిస్తే ఎలా... ఇంతకీ ఇదంతా ఎందుకు అనుకుంటున్నారా... బీజేపీ మహిళా నేత మౌనిక సుంకర సమంత, సాయి పల్లవిపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం అంతటా హాట్ టాపిక్‌గా మారాయి. పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడి తర్వాత ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డ సంగతి తెలిసిందే. అయితే ఇటువంటి సమయంలో సమంత షేర్ చేసిన ఓ పోస్ట్ సంచలనంగా మారింది. దేశంలో ఉన్న పాక్ పౌరులను స్వదేశానికి వెళ్లిపోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో సింధు నదిలో ఇచ్చే వాటాలను సైతం నిలిపివేస్తున్నట్టు భారత ప్రభుత్వం ప్రకటించింది. అయితే సమంత దీన్ని ఉద్దేశించి తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ పెట్టారు. ఆ పోస్ట్‌లో "సముద్రాలు.. నీళ్లు తాగలేవు, చెట్లు తమ పండించిన పండ్లు తినలేవు, సూర్యుడు తన కాంతిని చూడలేడు, పువ్వులు తమ పరిమళాన్ని ఆస్వాదించలేవు, ప్రకృతి కోసం జీవించండి, మనమందరం కూడా ఒకరికి ఒకరు సాయం చేసుకోవడానికే భూమి మీద పుట్టాము, నీ కోసం జీవిస్తే, ఆనందంగా ఉంటావు, అందరి కోసం జీవిస్తే ఇంకా ఆనందంగా ఉంటావు" అనే అర్థం వచ్చేలా సమంత పోస్ట్ చేసింది. సమంత షేర్ చేసిన పోస్ట్‌పై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వెంటనే సమంత ఆ పోస్ట్‌ను డిలీట్ చేయడం జరిగింది. తాజాగా దీనిపై బీజేపీ మహిళా నేత మౌనిక సుంకర ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. మన దేశ తిండి తింటూ మన దేశ వనరులను ఎంజాయ్ చేసుకుంటూ కొంతమంది పాకిస్తాన్, చైనాకు అనుకూలంగా మాట్లాడుతున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వీళ్లకు ఒళ్లు ఉంటుందని ముద్దుగా మొహాలు ఉంటాయని కానీ మెదడు మాత్రం ఉండదని మౌనిక విమర్శలు గుప్పించారు. సమంత నీళ్లు నది తాగదని పండ్లు చెట్లు తినదని పాకిస్తాన్‌కు నీళ్లు ఇవ్వాలని చెప్పిందని ఆమె చెప్పిన మాటకు ఏ కంపెనీ చెప్పు వాడాలని మౌనిక ప్రశ్నించారు. ఇదే సమయంలో సాయి పల్లవిపై సైతం ఆమె ఫైర్ అయ్యారు. మనం ఇచ్చిన డబ్బులతో ఆమె లావిష్ లైఫ్ ఎంజాయ్ చేస్తోందని మౌనిక అన్నారు. సాయిపల్లవి గోరక్ష చేసేవాళ్లను ఉగ్రవాదులని అంటుందని భారత్ ఆర్మీకి పాక్ ఏ విధంగా శత్రువో పాకిస్థాన్‌లో ఉన్నవాళ్లకు భారత్ శత్రువని సాయిపల్లవి గతంలో చెప్పిన మాటలపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయి పల్లవిని ఆర్మీ దగ్గరకు పంపిస్తే ముక్కలు ముక్కలు చేస్తారంటూ మౌనిక వివాదాస్పద కామెంట్స్ చేశారు. సమంత, సాయిపల్లవి నన్ను కలిస్తే చెప్పులు వాడతానని ఆమె హాట్ కామెంట్స్ చేశారు. భారతదేశం నచ్చకపోతే నచ్చిన దేశాలకు వెళ్లిపోవాలని సమంత, సాయి పల్లవిలకు మౌనిక సుంకర సూచించారు. వీళ్లు ఒళ్లు చూపించుకుని డబ్బులు సంపాదించుకున్నారని, వీరు ఇన్ డైరెక్ట్ సాఫ్ట్ ప్రాస్టిట్యూట్స్ అని ఆమె షాకింగ్ కామెంట్స్ చేశారు. మౌనిక సుంకర చేసిన ఆరోపణలు, విమర్శలు సినీ పరిశ్రమలోనూ, రాజకీయ వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారాయి. మౌనిక సుంకర చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపాయి. సమంత, సాయి పల్లవి అభిమానులు మౌనిక సుంకరపై విరుచుకుపడ్డారు. ఆమె వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని, నటీమణుల వ్యక్తిగత జీవితాల్లో తలదూర్చడం తగదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.







## నా చెప్పులే వారికి సమాధానం

నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం





‘అంతకు ముందు ఆ తర్వాత’ సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి వచ్చిన ముద్దుగుమ్మ ఈషా రెబ్బా. బేసిగ్గా తెలుగమ్మాయి కావడంతో ఈ భామకు మన దగ్గర అంత ఆదరణ రాలేదు. ఆ తర్వాత ‘బందిపోటు’, ‘అమీ తుమీ’, వంటి సినిమాల్లో నటించిన సరైన బ్రేక్ రాలేదు. ఇక నాని నిర్మాణంలో తెరకెక్కిన ‘అ’ మూవీతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ భామ. ఇక త్రివిక్రమ్-ఎన్టీఆర్ ‘అరవింద సమేత వీరరాఘువ’ సినిమాలో హీరోయిన్ చెల్లెలు పాత్రలో నటించింది. ఇక ఇప్పుడు డోస్ కాస్త పెంచి హాట్ ఫోటోస్‌లో అందాల ప్రదర్శన చేస్తుంది ఈషా రెబ్బా.




నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 9 2025



# ఈ వారం ఓటీటీల్లోకి 15 సినిమాలు.. ఆ మూడు స్పెషల్

ప్రస్తుతం థియేటర్ల దగ్గర నాని 'హిట్-3' సినిమా హవా నడుస్తోంది. గతవారం రిలీజైన ఈ సినిమా భారీ వసూళ్లు రాబట్టుతోంది. అలాగే 'రెట్రో' సినిమాకు కూడా మంచి వసూళ్లు వస్తున్నాయి. అయితే వేసవి వినోదాన్ని క్యాష్ చేసుకునేందుకు ఈ వారం కూడా పలు ఆసక్తికర సినిమాలు థియటేర్లలోకి రాబోతున్నాయి.

ఈ వారం థియేటర్లలో పలు ఆసక్తికర సినిమాలు రాబోతున్నాయి. అందులో ప్రధానంగా అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న చిత్రం శ్రీ విష్ణు సింగిల్. ఇప్పటికే టీజర్, ట్రైలర్‌తో ఆసక్తిరేకెత్తించిన ఈ సినిమాపై మంచి అంచనాలున్నాయి. ఇక సమంత నిర్మాతగా వ్యవహరిస్తోన్న 'శుభం' సినిమా కూడా ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే శ్రద్ధా శ్రీనాథ్ కలియుగమ్-2064, నవీన్ చంద్ర 'బ్లైండ్ స్పాట్' వంటి సినిమాలు సిల్వర్ స్క్రీన్ పై సందడి చేయనున్నాయి. వీటికి తోడు మెగాస్టార్ చిరంజీవి నటించిన ఆల్ టైమ్ బ్లాక్ బస్టర్ మూవీ 'జగదేక వీరుడు అతిలోక సుందరి' మళ్లీ థియేటర్లలో సందడి కానుంది. ఇక ఓటీటీల విషయానికి వస్తే... ఈ వారం ఎంటర్‌టైన్మెంట్ అదిరిపోద్ది. ఎందుకంటే తలా అజిత్ నటించిన లేటెస్ట్ సూపర్ హిట్ మూవీ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' ఈ వారంలోనే స్ట్రీమింగ్‌కు రానుంది. అలాగే ప్రదీప్, దీపికాపిల్లి నటించిన 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' మూవీ కూడా ఈ వారంలోనే ఓటీటీలో సందడి చేయనుంది. వీటితో పాటు వివిధ భాషలకు చెందిన పలు సినిమాలు, వెబ్ సిరీస్‌లు స్ట్రీమింగ్‌కు రానున్నాయి. మరి అవేంటో తెలుసుకుందాం రండి.

### నెట్ ఫ్లిక్స్

బ్రిటైన్ అండ్ ద బ్లిట్జ్ (ఇంగ్లీష్ మూవీ) - మే 05
కొనన్ ఓ బ్రయన్ (ఇంగ్లీష్ సినిమా) - మే 05
మైటీ మాన్‌స్టర్ వీలీస్ సీజన్ 2 (ఇంగ్లీష్ సిరీస్) - మే 05
ద సీట్ (ఇంగ్లీష్ సినిమా) - మే 05
ది మ్యాచ్ (ఇంగ్లీష్ చిత్రం) - మే 07
లాస్ట్ బులెట్ (ఇంగ్లీష్ సినిమా) - మే 07
గుడ్ బ్యాడ్ అగ్లీ (తెలుగు డబ్బింగ్ మూవీ) - మే 08
జాక్ (తెలుగు సినిమా) - మే 08
ది డిప్లమాట్ (హిందీ మూవీ) - మే 09
ద రాయల్స్ (హిందీ సిరీస్) - మే 09

### అమెజాన్ ప్రైమ్

గ్రామ చికిత్సాలయ్ (హిందీ సిరీస్) - మే 09

### హాట్ స్టార్

యువ క్రైమ్ ఫైల్స్ సీజన్ 1 (హిందీ సిరీస్) - మే 05
యెల్లో స్టోన్ సీజన్ 5 (ఇంగ్లీష్ సిరీస్) - మే 05
పోకర్ ఫేస్ (ఇంగ్లీష్ సిరీస్) - మే 09

### జీ5

బోహుర్పీ (బెంగాలీ సినిమా) - మే 09

### ఈటీవీ విన్

అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి (తెలుగు)- మే 08

### ఆరు ఇంట్రెస్టింగ్ రిలీజ్?లు.. రెండు తెలుగు చిత్రాలు, ఓ తమిళ సూపర్ హిట్

ఓటీటీల్లో ఈవారం రెండు తెలుగు సినిమాలు అడుగుపెట్టనున్నాయి. తమిళ మూవీ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కూడా స్ట్రీమింగ్?కు రానుంది. మరిన్ని కూడా ఎంట్రీ ఇవ్వనున్నాయి. ఈ వారంలో కొత్త సినిమాలు, వెబ్ సిరీస్?లు అడుగుపెట్టేందుకు రెడీ అయ్యాయి. కొత్త కంటెంట్ చూడాలనుకునే వారి కోసం అందుబాటులోకి వచ్చేస్తున్నాయి. వీటిలో ఆరు రిలీజ్?లు ఎక్కువ ఆసక్తికరంగా ఉన్నాయి. సూపర్ హిట్ తమిళ చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' కూడా ఇదే వారంలో రానుంది. రెండు తెలుగు చిత్రాలు ఎంట్రీ ఇవ్వనున్నాయి. రెండు ఇంట్రెస్టింగ్ సిరీస్?లు ఉన్నాయి.

### గుడ్ బ్యాడ్ అగ్లీ

తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ నటించిన గుడ్? బ్యాడ్ అగ్లీ సినిమా మే 8వ తేదీన నెట్?ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్?కు వచ్చింది. ఈ యాక్షన్ మూవీ తమిళంతో పాటు తెలుగు, హిందీ, కన్నడ, మలయాళంలో స్ట్రీమింగ్?కు ఎంట్రీ ఇవ్వనుంది. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలైంది. సుమారు రూ.300కోట్ల గ్రాస్ కలెక్షన్లను సాధించి సూపర్ హిట్ సాధించింది. 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మూవీని మే8 నుంచి నెట్?ఫ్లిక్స్ ఓటీటీలో చూడొచ్చు.

### అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి

తెలుగు రొమాంటిక్ కామెడీ సినిమా అక్కడ అమ్మాయి.. ఇక్కడ అబ్బాయి చిత్రం మే 8వ తేదీన ఈటీవీ విన్ ఓటీటీలోకి అడుగుపెట్టింది. ఈ చిత్రంలో యాంకర్ ప్రదీప్ హీరోగా నటించగా.. అతడికి జోడీగా దీపిక పిల్లి హీరోయిన్?గా చేశారు. ఈ సినిమా ఏప్రిల్ 11న థియేటర్లలో రిలీజై అంచనాలకు తగ్గట్టుగా కలెక్షన్లు రాబట్టలేకపోయింది. ఈ మూవీకి నితిన్, భరత్ దర్శకత్వం వహించారు.

### రాబిన్?హుడ్

నితిన్, శ్రీలీల హీరోహీరోయిన్లుగా నటించిన రాబిన్?హుడ్ సినిమా మే 10వ తేదీ సాయంత్రం 6 గంటలకు జీ5 ఓటీటీలో స్ట్రీమింగ్?కు రానుంది. మార్చి 28న థియేటర్లలో రిలీజైన ఈ యాక్షన్ కామెడీ చిత్రం మిక్స్ టాక్ తెచ్చుకొని ఫ్లాఫ్ అయింది. ఈ చిత్రానికి వెంకీ కుడుముల దర్శకత్వం వహించారు. ఆస్ట్రేలియా స్టార్ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ సినిమాలో క్యామియో రోల్ చేశారు. రాబిన్?హుడ్ చిత్రాన్ని మే10 సాయంత్రం నుంచి జీ5లో వీక్షించొచ్చు.

### నొస్?ఫెరాటు

హాలీవుడ్ హారర్ థ్రిల్లర్ చిత్రం నొస్?ఫెరాటు మే 10వ తేదీన జియోహాట్?స్టార్ ఓటీటీలో రెగ్యులర్ స్ట్రీమింగ్?కు రానుంది. ఈ చిత్రంలో లిలీ రోజ్ డెప్, బిల్ స్కార్స్ గార్డ్ లీడ్ రోల్స్ చేశారు. రాబర్ట్ ఎగ్గర్స్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం గతేడాది డిసెంబర్‌లో విడుదలైంది. 'నొసెఫెరాటు' ఇప్పటికే కొన్ని ఓటీటీల్లో రెంటల్ విధానంలో ఉంది. అయితే, మే 10న రెంట్ లేకుండా జియోహాట్?స్టార్ ఓటీటీలో సాధారణ స్ట్రీమింగ్?కు ఎంట్రీ ఇవ్వనుంది.

### గ్రామ్ చికిత్సాలయ్

గ్రామ్ చికిత్సాలయ్ వెబ్ సిరీస్ మే 9వ తేదీన అమెజాన్ ప్రైమ్ వీడియో ఓటీటీలో స్ట్రీమింగ్?కు రానుంది. పంచాయత్ సిరీస్ మేకర్స్ నుంచి వస్తుండటంతో దీనికి మంచి క్రేజ్ ఉంది. గ్రామ్ చికిత్సాలయ్ సిరీస్?లో అన్మోల్ పరాశర్, వినయ్ పాఠక్, ఆకాంక్ష రాజన్ కపూర్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ విలేజ్ కామెడీ సిరీస్?ను దీపక్ కుమార్ మిశ్రా క్రియేట్ చేశారు.

### ది రాయల్స్

హిందీ రొమాంటిక్ కామెడీ వెబ్ సిరీస్ 'ది రాయల్స్' మే 9వ తేదీన నెట్?ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్?కు అడుగుపెట్టనుంది. ఈ సిరీస్?లో భూమి పడ్నేకర్, ఇషాన్ కట్టర్, సాక్షి తన్వర్ లీడ్ రోల్స్ చేయగా.. ప్రియాంక ఘోష్, నిరుప్ ఆస్థానా దర్శకత్వం వహించారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 9 2025





ప్రముఖ నటి సమంత నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టారు. సమంత నేతృత్వంలోని వస్తున్న తొలి చిత్రం ‘శుభం’. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద సమంత నిర్మిస్తున్న ఈ చిత్రాన్నికి ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఈ సినిమాకు వివేక్ సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, క్లింటన్ సెరెజో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ క్రమంలో విశాఖపట్నంలో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో..

సమంత మాట్లాడుతూ .. ‘వైజాగ్‌కు వస్తే ప్రతీ సారి సినిమా బ్లాక్ బస్టర్ వస్తోంది. వైజాగ్‌లో అభిమానుల్ని చూసి నాకు నిజమైన ప్రేమ ఏంటో అర్థమైంది. మా డైరెక్టర్ ప్రవీణ్ ఎనర్జీ చూసి నేను అంతా మర్చిపోయాను. నిర్మాతగా నేను ఓ కొత్త ఆలోచనతో ఈ ‘శుభం’ సినిమాను స్టార్ట్ చేశాను. కొత్త వారితో కొత్త కథల్ని చేసి అందరినీ అలరించాలనే ఉద్దేశంతో ట్రా లా లా ప్రొడక్షన్ బ్యానర్‌ను స్టార్ట్ చేశాను. అదే నా లక్ష్యం. మే 9న ఫ్యామిలీతో కలిసి మా మూవీని చూడండి. ఈ సినిమాను చూసి థియేటర్ నుంచి ఓ మంచి నవ్వుతో బయటకు వస్తారు’ అని అన్నారు. ప్రవీణ్ కండ్రేగుల మాట్లాడుతూ .. “శుభం’ సినిమా అద్భుతంగా ఉంటుంది. ఇంత వరకు తెలుగులో ఇలాంటి కంటెంట్ రాలేదు. ఇలాంటి కొత్త కంటెంట్ రావడం చాలా అరుదు. ఇలాంటి హారర్, కామెడీ జానర్‌లో చిత్రాలు రాలేదు. ఇలాంటి సినిమాలకు ఇప్పుడు బ్రాండ్ అయ్యారు. సమంత లాంటి వారు లేకపోతే మా ‘శుభం’ ఇక్కడి వరకు వచ్చి ఉండేది కాదు. నన్ను నమ్మి రాజ్ అండ్ డీకే ‘సినిమా బండి’ అవకాశం ఇచ్చారు. నేను వారికి ఎప్పుడూ రుణ పడి ఉంటాను. రైటర్స్ వల్లే సినిమా నిలబడుతుంది. ఈ చిత్రానికి వసంత్ అద్భుతమైన కంటెంట్ ఇచ్చారు. హర్షిత్ ఎంతో సహజంగా నటించాడు. శ్రీనివాస్ ఓ దర్శకుడిగా కాకుండా నటుడిగా మాతో కలిసి పోయారు. షాలినీలో మంచి రైటర్ ఉన్నారు. చరణ్ అద్భుతంగా నటించాడు. ఈ చిత్రాన్ని మార్నింగ్ షో చూసే వారు చాలా లక్కీ. శనివారంకి టాక్ మొత్తం బయటకు వస్తుంది. సినిమా గురించి ప్రతీ ఒక్కరూ మాట్లాడుకుంటారు. ఈ మూవీ బ్లాక్ బస్టర్ అవుతుంది’ అని అన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 9 2025







# బర్త్‌డే స్పెషల్

విజయ్ దేవరకొండ **1989** మే**9**న జన్మించాడు. నాటకాల్లో బాగా రాణించిన విజయ్, నువ్విలా సినిమాలో చిన్న పాత్రతో తెరంగేట్రం చేశాడు. **2012**లో వచ్చిన లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమాలో కూడా చిన్న పాత్ర పోషించాడు. **2015**లో విడుదలైన ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాలోని రిషి పాత్రతో ప్రసిద్ధి చెందారు. **2016**లో వచ్చిన పెళ్ళి చూపులు సినిమాలో హీరో పాత్రలోని ఆయన నటనకు విమర్శకుల, ప్రేక్షకుల ప్రశంసలు కూడా అందుకున్నారు విజయ్. ఈ సినిమా ఆయన కెరీర్‌లోనే అతి పెద్ద హిట్‌గా నిలిచింది.

ఇటీవలె విడుదలయ్యే చిత్రాలు కాస్త నిరాశను మిగిల్చినప్పటికీ. విజయ్ క్రేజ్ మాత్రం టాలీవుడ్‌లో అంతగా తగ్గలేదనే చెప్పాలి. మరి మంచి చిత్రంతో హిట్ కొట్టి ప్రేక్షక ఆదారాభిమానాలు పొందుతారని ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు.

# సముద్రంపై జీవనపోరాటం 'మండాడి'

ప్రముఖ నిర్మాణ సంస్థ ఆర్ఎస్ ఇన్ఫోటైన్‌మెంట్ అధినేత ఎల్రెడ్ కుమార్ తన 16వ ప్రాజెక్ట్ గా "మండాడి" అనే స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాను ప్రకటించింది. "సెల్ఫీ" సినిమాతో తన ప్రతిభను నిరూపించుకున్న దర్శకుడు మతిమారన్ పుగళేంది ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.

ప్రధాన పాత్రలో నటుడు సూరి కనిపించనున్న ఈ చిత్రంలో తెలుగులో మంచి గుర్తింపు పొందిన సుహాస్ తన తమిళ అరంగేట్రం చేస్తున్నారు. కథానాయికగా మహిమా నంబియార్ నటిస్తున్నారు. అన్ని భాషల్లోను ఆకట్టుకునేలా చిత్రాన్ని మలుస్తున్నారు.

ఇటీవల టైటిల్, సూరి ఫస్ట్ లుక్‌ను విడుదల చేసిన నిర్మాతలు, తాజాగా సుహాస్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. లుంగీ ధరించి, నెరిసిన జుట్టుతో, జెర్సీ వేసుకుని "సునామీ రైడర్స్" బృందంతో సముద్రతీరంలో నిలిచిన సుహాస్ రూపం అభిమానులను ఆకట్టుకుంటోంది. మరో పోస్టర్‌లో సూరి, సుహాస్ ఇద్దరూ స్వయంగా పడవలు నడుపుతూ ఒకరికి ఒకరు వ్యతిరేకంగా కనిపించడం సినిమాలో వారి మధ్య జరిగే గట్టి పోరును సూచిస్తోంది. సుహాస్ ఈ చిత్రంలో బలమైన ప్రతినాయకుడిగా కనిపించనున్నాడు. ఈ చిత్రంలో సత్యరాజ్, రవీంద్ర విజయ్, అచ్యుత్ కుమార్ వంటి అద్భుత నటులు కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారు. క్రీడా నేపథ్యాన్ని ఆధారంగా చేసుకుని, బలమైన భావోద్వేగాలు, సంకర్షణలతో కూడిన ఈ సినిమా జీవన పోరాటం, వ్యక్తిత్వం, ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. కథను బలంగా ముందుకు నడిపించడంలో టాప్-టియర్ సాంకేతిక బృందం కీలకపాత్ర పోషిస్తోంది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 9 2025





టాలీవుడ్ యువ సామ్రాట్ సుమంత్, తన అందం, నటనతో ప్రేక్షకులను మెప్పించే మృణాల్ ఠాకూర్‌తో ప్రేమలో మునిగితేలుతున్నారనే వార్తలు ఇప్పుడు టాలీవుడ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి. గత కొంతకాలంగా వీరిద్దరూ రహస్యంగా కలుసుకుంటున్నారని, ఒకరినొకరు బాగా అర్థం చేసుకున్నారని సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తోంది. సుమంత్ ఇదివరకే ఒక వివాహం చేసుకుని విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. అయితే, మృణాల్‌తో ఏర్పడిన ఈ బంధం ఆయన జీవితంలో కొత్త వెలుగులు నింపుతోందని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. మృణాల్ ఠాకూర్ కూడా తన కెరీర్‌లో మంచి ఊపు మీద ఉన్నారు. తెలుగు, హిందీ చిత్రాల్లో వరుస విజయాలతో ఆమె దూసుకుపోతున్నారు. వీరిద్దరు కలిసి సీతరామం సినిమాలో నటించారు. ఈ సమయంలో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారిందని తెలుస్తోంది. సుమంత్‌తో ఆమె ప్రేమ వ్యవహారం ఆమె వ్యక్తిగత జీవితంలో ఒక ముఖ్యమైన మలుపుగా చెప్పవచ్చు. వీరిద్దరి మధ్య ఉన్న అనుబంధం చాలా బలమైనదని, ఇద్దరూ ఒకరికొకరు అండగా నిలుస్తున్నారని సమాచారం.  ఇటీవల జరిగిన కొన్ని సినీ వేడుకల్లో వీరిద్దరూ కలిసి కనిపించడంతో ఈ వార్తలకు మరింత బలం చేకూరింది. అయితే, సుమంత్ కానీ, మృణాల్ కానీ తమ బంధం గురించి అధికారికంగా ఎటువంటి ప్రకటన చేయలేదు. కానీ, వారి కళ్లలో కనిపిస్తున్న ప్రేమ, ఒకరిపై ఒకరికి ఉన్న గౌరవం వారి బంధాన్ని బయటపెడుతోంది. ప్రస్తుతం అందరి దృష్టి వీరి పెళ్లిపైనే ఉంది. సుమంత్ రెండో పెళ్లి చేసుకుంటారా? మృణాల్ ఠాకూర్‌తో ఆయన బంధం ఎక్కడి వరకు వెళ్తుంది? అనే ప్రశ్నలు అభిమానులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఒకవేళ వీరిద్దరూ నిజంగానే వివాహం చేసుకుంటే, అది టాలీవుడ్‌లో ఒక సంచలనమే అవుతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 9 2025


సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను కిమ్స్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసి ఏషియన్ ట్రాన్స్‌కేర్ రిహాబిలిటేషన్ కేంద్రానికి తరలించిన విషయం తెలిసిందే. రిహాబిలిటేషన్ కేంద్రంలో ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న శ్రీతేజ్‌ను నిర్మాత అల్లు అరవింద్, నిర్మాత బన్నీ వాసు పరామర్శించారు. శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.

శ్రీతేజ్ హాస్పిటల్‌లో ఉన్నప్పటి నుంచి అతని యోగ క్షేమాలను అల్లు అర్జున్, అల్లు అరవింద్, బన్నీ వాసు ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటూనే ఉన్నారు. శ్రీతేజ్ హాస్పిటల్ ఖర్చులతో పాటు, అతని కుటుంబానికి హీరో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్, మైత్రీ మూవీస్ నిర్మాతలు నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్‌లు ఆర్థికంగా సహాయం చేసిన సంగతి తెలిసిందే. శ్రీతేజ్ మళ్లీ ఎప్పటిలానే నార్మల్ స్థితికి వచ్చి, అందరితో కలిసి స్కూల్‌కు వెళ్లే వరకు, అలాగే భవిష్యత్‌లో అతనికి ఏ అవసరం వచ్చినా అతనికి, అతని ఫ్యామిలీకి అండగా ఉండేందుకు అల్లు అర్జున్ సైతం కమిటై ఉన్నారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స మొదలు, ప్రస్తుతం రిహాబిలిటేషన్ సెంటర్‌లో ట్రీట్‌మెంట్ వరకు ఎప్పటికప్పుడు అల్లుఅరవింద్, బన్నీ వాసులను పంపించి, శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని అల్లుఅర్జున్ తెలుసుకుంటూనే ఉన్నారు.





నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 9 2025




ప్రముఖ నటి సమంత నిర్మాతగా ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద నిర్మిస్తున్న చిత్రం 'శుభం'. ఈ సినిమాకు ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించారు. ఈ మూవీకి వివేక్ సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, క్లింటన్ సెరెజో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ క్రమంలో సమంత మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన విశేషాలివే..

నటిగా ఓ శుక్రవారం ఎలా ఉంటుందో నాకు అనుభవం ఉంది. కానీ నిర్మాతగా ఇది నాకు మొదటి శుక్రవారం. ఎంతో నర్వెస్‌గా ఉన్నాను. నిర్మాతకు ఎన్ని కష్టాలు ఉంటాయో నాకు ఇప్పుడు అర్థం అవుతోంది. గత వారం రోజులుగా నిద్రలేని రాత్రులే గడుపుతున్నాను. పోస్ట్ ప్రొడక్షన్ టీం, మిక్సింగ్ టీం, ఎడిటింగ్ ఇలా అందరూ నిద్ర లేకుండా పని చేస్తున్నారు. నాకు నా టీం మీద మరింత గౌరవం పెరిగింది. 'శుభం' చిత్రం చాలా బాగా వచ్చింది. మంచి కథ. సినిమాపై నాకు చాలా నమ్మకం ఉంది.

నటిగా నేను ఎంతో చూశాను. ఎంతో అభిమానం లభించింది. కానీ ఇంకా ఏదో చేయాలనే తపన, కోరిక మాత్రం ఉంటూ వచ్చింది. నేను తీసుకున్న ఆ బ్రేక్ టైంలో చాలా ఆలోచించాను. హీరోయిన్‌గా నేను ఏ సినిమాలు చేయలేకపోయాను. అసలు ఇక సినిమాల్లో నటిస్తానో కూడా తెలియని సమయంలో నిర్మాతగా మారాలనే ఆలోచన వచ్చింది. నటించకపోతేనేం సినిమాలు నిర్మించొచ్చు కదా అని అనుకున్నాను. కెరీర్ మొదలు పెట్టి దాదాపు 15 ఏళ్లు అయింది. నాకు ఇంత అనుభవం ఉంది కదా అని ప్రొడక్షన్ కంపెనీ స్టార్ట్ చేశాను. ఎలాంటి హడావిడి లేకుండా సినిమాను ప్రారంభించాం. 8 నెలల్లోనే చిత్రాన్ని పూర్తి చేశాం. ఇప్పుడు ఆడియెన్స్ ముందుకు తీసుకు వస్తున్నాం.

'శుభం' అనే టైటిల్ పెట్టడానికి కారణం ఉంది. ఈ చిత్రంలో ఎక్కువగా సీరియల్ గురించి ఉంటుంది.. ఆ సీరియల్‌లో శుభం కార్డ్ ఎప్పుడు పడుతుందా? అని అంతా ఎదురుచూస్తుంటారు. అందుకే ఆ టైటిల్ పెట్టాం. ఇక నా ప్రొడక్షన్ కంపెనీకి ట్రా లా లా అని పెట్టడానికి కూడా కారణం ఉంది. చిన్నప్పుడు 'బ్రౌన్ గర్ల్ ఇన్ ది రెయిన్' అనే పద్యం ఉండేది. అందుకే ట్రా లా లా అని పెట్టాం.

గౌతమ్ మీనన్ నాకు మొదటి ఛాన్స్ ఇచ్చారు. ఆయన తల్చుకుంటే ఆ టైంలో ఏ టాప్ హీరోయిన్ అయినా నటించేవారు. కానీ ఆయన నాలాంటి కొత్త వారికి అవకాశం ఇచ్చారు. నేను కూడా నిర్మాతగా కొత్త వారిని ఎంకరేజ్ చేయాలనే లక్ష్యంతోనే ఉన్నాను.

ఎన్నో కలలు కంటూ సినిమా పరిశ్రమలోకి వస్తారు. మా చిత్రం కోసం శ్రియా, శ్రావణి, షాలినీలు ఎంతో కష్టపడ్డారు. నా సినిమాలో నటించిన వారందరినీ చూస్తే నా పాత రోజులన్నీ గుర్తుకు వచ్చాయి.

నటిగా ఉన్నప్పుడు నిర్మాత కష్టాలేవీ నాకు అర్థం కాలేదు. ఒక్క రోజు ఒక్క సీన్ అనుకున్నట్టుగా జరగకపోతే ఎంత నష్టం వస్తుంది.. డబ్బు ఎంత వృథా అవుతుందో నాకు ఇప్పుడు తెలిసి వచ్చింది. ఎంతో మంది టైం వేస్ట్ అవుతుందని అర్థమైంది.

'శుభం' చిత్రంలోని కేమియో పాత్రని నేను చేయాల్సింది కాదు. కానీ నిర్మాతగా మొదటి సారిగా నేను ఎవరి దగ్గరకు వెళ్లి ఫేవర్ అడగాలని అనుకోలేదు. అందుకే ఆ పాత్రను నేనే పోషించాను. నేను ఈ మూవీని ఇంకో మూడు, నాలుగు రోజులు మాత్రమే ప్రమోట్ చేయగలను. కానీ ఆ తరువాత ఈ మూవీ భారమంతా ప్రేక్షకుల మీదే ఉంటుంది.

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ # సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతికశర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ కేతిక శర్మ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు ? గీతా ఆర్ట్స్‌లో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?

గీతా ఆర్ట్స్ సంస్థలో వర్క్ చేయాలని ఎప్పటినుంచో నా కోరిక. అల్లు అరవింద్ ఒక సినిమాని ప్రజెంట్ చేస్తున్నారంటే కచ్చితంగా ఆ సినిమాలో అద్భుతమైనటువంటి కంటెంట్ ఉంటుంది. ఈ సినిమా గురించి నాకు కాల్ వచ్చినప్పుడు ఫైనల్‌గా గీత ఆర్ట్స్‌లో వర్క్ చేస్తున్నాననే ఆనందం కలిగింది. కథ విన్నప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. ఇది వెరీ ఫన్ ఫిల్డ్ ఫిలిం. పర్ఫెక్ట్ స్టార్ కాస్ట్‌తో వస్తున్న వెరీగుడ్ ఎంటర్‌టైనర్.

ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?

ఈ సినిమాలో పూర్వా అనే క్యారెక్టర్‌లో కనిపిస్తాను. తను వెరీ ఇండిపెండెంట్, ప్రాక్టికల్ గర్ల్. ఈ కథలో ఎమోషన్ నా క్యారెక్టర్ ద్వారానే వస్తుంది. కొన్ని సీరియస్ ఎలిమెంట్స్ ఉన్నప్పటికీ ఇది అవుట్ అండ్ అవుట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్. ఈ సినిమా లవ్ స్టోరీ కూడా చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. నా క్యారెక్టర్ వెరీ రిలేటబుల్‌గా ఉంటుంది.

శ్రీ విష్ణుతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?

శ్రీ విష్ణు వండర్‌ఫుల్ పర్సన్ చాలా సింపుల్, చాలా హంబుల్‌గా ఉంటారు. యాక్టింగ్‌లో కూడా చాలా సపోర్ట్ చేశారు. శ్రీ విష్ణు కామెడీ టైమింగ్ చాలా యూనిక్‌గా ఉంటుంది. ఆయన స్పాట్లో డైలాగ్స్ ఇంప్రవైజ్ చేసేస్తుంటారు. ఆయన పర్ఫార్మెన్స్ చాలా స్పాంటేని యస్‌గా ఉంటుంది. ఆయనతో వర్క్ చేయడం రియల్లీ గ్రేట్ ఎక్స్‌పీరియన్స్.

ఇవానాతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?

ఇవానా వెరీ బ్యూటిఫుల్ గర్ల్. ఆన్ స్క్రీన్‌లో మా మధ్య ఒకటి రెండు సీన్స్ ఉన్నాయి. అయితే ఆఫ్ స్క్రీన్‌లో మేము చాలా మంచి ఫ్రెండ్స్ అయ్యాం. తను చాలా పాజిటివ్ పర్సన్.

రాబిన్‌హుడ్‌లో మీరు చేసిన అదిదా సర్‌ప్రైజ్ పాట వైరల్ అయింది.. మరి ఇందులో అలాంటి డాన్స్ నెంబరు ఉందా ?

అదిదా సర్‌ప్రైజ్ పాట వైరల్ కావడం చాలా హ్యాపీనెస్‌ని ఇచ్చింది. సింగిల్‌లో అలాంటి డాన్సింగ్ నెంబర్ ఏమీ లేదు. ఇది అవుట్ అండ్ అవుట్ ఫన్ ఫిల్డ్ ఎంటర్‌టైనర్. వెల్ ప్యాకెజ్ సూపర్ ఎంటర్‌టైనింగ్ ఫిలిం. సినిమా చూస్తున్నంత సేపు మనస్ఫూర్తిగా నవ్వుకుంటారు.

డైరెక్టర్ కార్తీక్ రాజు గురించి?

కార్తీక్ వెరీ ఫ్యాషనేట్ ఫిలిం మేకర్. ఆయనకి చాలా క్లియర్ విజన్ ఉంది. ఆయనకు ఏం కావాలో క్లారిటీ ఉంటుంది. ఈ సినిమాని హైలీ ఎంటర్‌టైనింగ్ మూవీగా తీర్చిదిద్దారు. ఆయన సెట్లో అందర్నీ చాలా కంఫర్టబుల్‌గా చూసుకుంటారు.

మీ కెరీర్ పట్ల ఆనందంగా ఉన్నారా ?

నా కెరీర్ పట్ల చాలా ఆనందంగా ఉన్నాను. గెలుపోటములో మన చేతిలో ఉండవు. వర్క్ చేయ డం ఒక్కటే మన చేతిలో ఉంటుంది. రిజల్ట్స్ గురించి ఆలోచించకుండా నేనెప్పుడూ కెరీర్‌ని సెలబ్రేట్ చేసుకోవాలనే చూస్తుంటాను. నిజంగా ఒక నటిగా కొనసాగడం అదృష్టంగా భావిస్తాను.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 9 2025





రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా & దుల్కర్ సల్మాన్ వేఫేరర్ ఫిల్మ్స్ & సెల్వమణి సెల్వరాజ్ మల్టీలింగ్వల్ ఫిల్మ్ ‘కాంత’ నుంచి భాగ్యశ్రీ బోర్సే క్లాసిక్ బర్త్ డే స్పెషల్ పోస్టర్ రిలీజ్ అయింది.

దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ పీరియాడికల్ మూవీ 'కాంత’ అద్భుతమైన స్టార్ కాస్ట్, ఇంట్రస్టింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో సంచలనం సృష్టిస్తుంది. లీడ్ పెయిర్ దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సేల స్టన్నింగ్ ఫస్ట్ లుక్స్ మంచి బజ్ క్రియేట్ చేశాయి.

హీరోయిన్ భాగ్యశ్రీ బర్త్డే సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్ని రిలీజ్ చేశారు. భాగ్యశ్రీని క్లాసిక్ లుక్‌లో ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. పోస్ట్-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే మేకర్స్ ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేస్తారు. కాంత గొప్ప కథ, నటీనటులు, టెక్నికల్ టీంతో సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. సినిమా విడుదల తేదీని త్వరలో అనౌన్స్ చేయనున్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర
శుక్రవారం మే 9 2025





**- అమెరికా సినీ పరిశ్రమను రక్షించడమే లక్ష్యమని, ఇది జాతీయ భద్రతాంశమని ట్రంప్ వ్యాఖ్య**

**- ఈ నిర్ణయంతో అమెరికాలో తెలుగు చిత్రాల విడుదల వ్యయం రెట్టింపు అయ్యే అవకాశం**

**- చిన్న, మధ్య తరహా తెలుగు చిత్రాలు యూఎస్‌లో విడుదలకు ఆటంకాలు ఏర్పడే సూచనలు**

# యుఎస్‌లో తెలుగు సినిమాలకు గడ్డుకాలం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న ఓ సంచలన నిర్ణయం, విదేశీ చిత్ర పరిశ్రమలతో పాటు ముఖ్యంగా అమెరికాలో మంచి మార్కెట్ కలిగిన తెలుగు సినిమాపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం కనిపిస్తోంది. విదేశాల్లో నిర్మించి, అమెరికాకు దిగుమతి చేసే అన్ని రకాల చలన చిత్రాలపై తక్షణమే 100 శాతం సుంకం (టారిఫ్) విధించాలని ఆదేశించినట్లు ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు వాణిజ్య శాఖ, యునైటెడ్ స్టేట్స్ ట్రేడ్ రిప్రజెంటేటివ్‌కు సూచనలు జారీ చేసినట్లు తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో వెల్లడించారు.

అమెరికాలో సినిమా పరిశ్రమ వేగంగా దెబ్బతింటోందని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ ప్రభుత్వాలు అనేక ప్రోత్సాహకాలు అందించి అమెరికన్ ఫిలిం మేకర్లను, స్టూడియోలను తమ దేశాలకు ఆకర్షిస్తున్నాయని ఆరోపించారు. “హాలీవుడ్‌తో పాటు అమెరికాలోని అనేక ప్రాంతాలు దీనివల్ల దెబ్బతింటున్నాయి. ఇది ఇతర దేశాలు చేస్తున్న సమష్టి ప్రయత్నం, అందువల్ల ఇది జాతీయ భద్రతకు ముప్పు” అని ట్రంప్ పేర్కొన్నారు. విదేశీ చిత్రాలు అమెరికా వ్యతిరేక ప్రచారానికి, తప్పుడు సంకేతాలను పంపడానికి కూడా ఉపయోగపడుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. “మాకు అమెరికాలో తయారైన సినిమాలే కావాలి” అని ఆయన స్పష్టం చేశారు. ట్రంప్ ఆదేశాలపై అమెరికా వాణిజ్య కార్యదర్శి హోవార్డ్ లట్నిక్ స్పందిస్తూ, తాము ఈ ప్రక్రియను ప్రారంభించినట్లు 'ఎక్స్' లో తెలిపారు.

టాలీవుడ్ సినిమాలపై పడే ప్రభావం

ట్రంప్ సర్కార్ నిర్ణయం అమెరికాలో విడుదలయ్యే భారతీయ చిత్రాలపై, ముఖ్యంగా తెలుగు సినిమాలపై పెనుభారం మోపే అవకాశం ఉంది. ప్రస్తుతం అమెరికాలో తెలుగు సినిమాలకు గణనీయమైన మార్కెట్ ఉంది. పలు చిత్రాలు మిలియన్ డాలర్ల క్లబ్‌లో చేరుతూ మంచి వసూళ్లు సాధిస్తున్నాయి. 2025లో కూడా కొన్ని తెలుగు చిత్రాలు యూఎస్‌లో భారీ విజయం సాధించాయి.

తాజాగా 100శాతం సుంకం నిర్ణయంతో, అమెరికాలో తెలుగు సినిమాలను విడుదల చేసే పంపిణీదారులకు దిగుమతి ఖర్చు ఒక్కసారిగా రెట్టింపు అవుతుంది. ఈ భారాన్ని వారు టికెట్ ధరల పెంపు రూపంలో ప్రేక్షకులపై మోపే అవకాశం ఉంది. దీనివల్ల టికెట్ ధరలు గణనీయంగా పెరిగి, థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య తగ్గడంతో పాటు, బాక్సాఫీస్ వసూళ్లపై ప్రతికూల ప్రభావం పడవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పెరిగిన ఖర్చులు, తగ్గే లాభాల అంచనాలతో అమెరికాలోని తెలుగు చిత్రాల పంపిణీదారులు భవిష్యత్తులో సినిమాల కొనుగోలు విషయంలో ఆచితూచి వ్యవహరించే అవకాశం ఉంది. భారీబడ్జెట్, అగ్ర తారల చిత్రాలకు మాత్రమే ఈ అదనపు భారాన్ని తట్టుకునే శక్తి ఉండొచ్చు. చిన్న, మధ్య తరహా బడ్జెట్ చిత్రాలు అమెరికా విడుదల ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని పరిశ్రమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర



ప్రియా ప్రకాష్ వారియర్ భారతీయ సినీ నటి. ఈమె తొలి చిత్రం ఓరు అడార్ లవ్‌లో నటించిన పాట మాణిక్య మళరయ పూవి యొక్క ఒక భాగం సినిమా ప్రచారంలో భాగంగా విడుదలైంది. అందులో ఈమె పలికించిన హావభావాలకు సోషల్ మీడియాలో ఈమె పేరు మారుమోగిపోయింది. తెలుగులో అనువాద చిత్రంగా లవర్స్ డే విడుదలైంది ఈ సినిమా ద్వార మంచి పేరు సంపాదించింది. ప్రస్తుతం నితిన్ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ బ్యూటీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రియా ప్రకాష్ వారియర్ మోడలింగ్ కెరీర్ ప్రారంభించింది. ఈ అమ్మడు ఎక్కువగా మలయాళం, తెలుగు, తమిళం సినిమాలతోపాటు హిందీ చిత్రాల్లో నటించింది. **1999** అక్టోబర్ **28**న కేరళలోని త్రిస్సూర్‌లో జన్మించింది ఈ చిన్నది.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 9 2025




సోషల్ మీడియాలో తారలు వదిలే ట్రెడిషనల్ ఫోటోలు ఎక్కువగా వైరల్ అవుతుంటాయి. తాజాగా నిహారిక సంప్రదాయ లుక్కులో కనిపించి కనువిందు చేశారు. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట్లో బాగానే ట్రెండ్ అయ్యేలా కనిపిస్తోంది. నీహారిక కొణిదెల తెలుగు సినిమా నటి. ప్రముఖ నటుడు, నిర్మాత, టీవీ యాంకర్ అయిన నాగేంద్రబాబు కూతురు. నీహారిక నటి కంటే ముందు ఢీ జూనియర్స్ అనే డ్యాన్స్ రియాలిటీ షోలకు యాంకర్ గా వ్యవహరించింది. అటు తర్వాత ముద్దపప్పు ఆవకాయ అనే షార్ట్ ఫిలింలో కథానాయికగా నటించింది. జూన్ 2016లో విడుదలైన ఒక మనసు అనే చిత్రం ద్వారా తెలుగు సినిమా నటిగా తెరంగేట్రం చేసినది. ఇటీవలె నిర్మాతగా పింక్ఎలిఫ్యాంట్ బ్యానర్‌పై ఓ చిత్రాన్ని నిర్మించి హిట్ అందుకుంది.

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం చిత్ర



ఫరియా అబ్దుల్లా తాజాగా రెట్రో లుక్‌లో కనిపించింది. ముప్పై ఏళ్లు వెనక్కి వెళ్లినట్టుగా ఫరియా చేసిన ఫోటో షూట్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఇక ఫరియా పోజులు, తల్లో ఆ పూలు చూడముచ్చటగా ఉన్నాయి. జాతి రత్నాలు చిట్టి ఫరియా అబ్దుల్లా సోషల్ మీడియాలో చేసే హంగామా గురించి అందరికీ తెలిసిందే. ఆమె వేసే స్టెప్పులు, పోల్ డ్యాన్సులు అందరినీ మెప్పిస్తుంటాయి. తన గ్యాంగ్‌తో కలిసి నెట్టింట్లో తెగ అల్లరి చేసే ఈ భామ తాజాగా రెట్రో లుక్‌లో దర్శనం ఇచ్చింది. ప్రస్తుతం ఫరియా ఫోటోలు సోషల్ మీడియాలో బాగానే వైరల్ అవుతున్నాయి.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 9 2025


కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ #సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతికశర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా హీరో శ్రీవిష్ణు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



మే 9న సింగిల్ సినిమా రిలీజ్ కాబోతుంది. మొదటి నుంచి చివరి వరకు ప్రేక్షకుల్ని నవ్వించాలనే ఉద్దేశంతో తీసిన సినిమా ఇది. కొత్త కథ, స్క్రీన్ ప్లే ఉంటుంది. బ్యూటిఫుల్ లవ్ స్టోరీ. ఇంటర్వెల్ క్లైమాక్స్ కొత్తగా ఉంటాయి. అన్ని సన్నివేశాలు కూడా మనల్ని మనం రిలేట్ చేసుకునేలా ఉంటాయి. యంగ్‌స్టర్స్ అందరికీ చాలా బాగా కనెక్ట్ అవుతుంది. అలాగే ఫ్యామిలీస్ కూడా హ్యాపీగా సినిమా చూడొచ్చు. మేము అనుకు న్నది స్క్రీన్ మీదకి చాలా అద్భుతంగా వచ్చింది. ఆడియన్స్ సినిమా చూసి మనస్ఫూర్తిగా ఎంజాయ్ చేస్తారని కోరుకుం టున్నాను.

గీతా ఆర్ట్స్‌లో వర్క్ చేయడం అదృష్టంగా భావిస్తున్నాను. నేను ఎప్పటినుంచో గీతా ఆర్ట్స్‌లో చేయాలి. లక్కీగా ఈ సినిమా కుదిరింది 100% కాన్ఫిడెన్స్ ఉన్న జోనర్ ఇది. ఈ జోనర్‌లో గీత ఆర్ట్స్ తో చేయడం వెరీ వెరీ హ్యాపీ.

డైరెక్టర్ కార్తీక్ రాజుతో నాకు టూ ఇయర్స్ ట్రావెల్ ఉంది. చాలా మంచి టీంతో కలిసి సినిమా చేశాం. సినిమా చూసి అందరూ హ్యాపీగా నవ్వుకుంటారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

డైరెక్టర్ కార్తీక్‌రాజు ఈ సినిమా కథ చెప్పినప్పుడు.. ఫైనల్ అవుట్ చూసుకున్నాక మీకు ఎలా అనిపించింది?
కథ చెప్పినప్పుడు చాలా మంచి ఎంటర్‌టైనర్ అవుతుందని నమ్మ కం కలిగింది. ఫైనల్ గా సినిమా చూసుకున్న తర్వాత చాలా పెద్ద ఎంటర్‌టైనర్ అవుతుందని అనిపించింది.

టైటిల్ సింగల్ అన్నారు.. ఇద్దరు హీరోయిన్స్ ఉన్నారు?
చాలా కొత్త క్లైమాక్స్ ఇది. అందరికీ నచ్చుతుంది. నా క్యారెక్టర్, వెన్నెల కిషోర్ క్యారెక్టర్. ఇద్దరు హీరోయిన్స్ క్యారెక్టర్స్‌ని ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు. ఈ నాలుగు క్యారెక్టర్లు కూడా ఆడియన్స్‌కి చాలా నచ్చుతాయి. క్లైమాక్స్ చాలా యూనిక్‌గా ఉంటుంది. అందరిని ఎంటర్‌టైన్ చేస్తుంది. సినిమాని కంప్లీట్‌గా హైదరాబాద్‌లో తీసాం హైదరాబాద్‌ని చాలా కొత్తగా చూపించాం. ఈ మధ్యకాలంలో హైదరాబాద్‌ని ఇంత కొత్తగా ఎవరు చూపించ లేదు. చాలా బెస్ట్ మూమెంట్స్‌ని క్యాప్చర్ చేశాం.

వెన్నెల కిషోర్ క్యారెక్టర్ గురించి?
మా ఇద్దరిలో ఎవరి క్యారెక్టర్ లేకపోయినా ఈ సినిమా లేదు. సినిమా చూసిన తర్వాత అది మీకే అనిపిస్తుంది. కిషోర్ వచ్చిన తర్వాతే ఈ ప్రాజెక్టుని 100% చేస్తున్నామని భావించాం.

మీరు ఒక క్యారెక్టర్‌కి ఒక క్యారెక్టర్‌కి ట్రాన్స్‌ఫర్మేషన్ ప్రాసెస్‌ని ఎలా చూస్తారు?
నేను ప్రతి క్యారెక్టర్ నీ ఎంజాయ్ చేస్తాను. డైరెక్టర్‌తోనే ఎక్కువ ట్రావెల్ చేస్తాను. ఆ ట్రావెల్‌లోనే 50% వచ్చేస్తుంది. తర్వాత లొకేషన్‌లో ఇంకొంత క్యారెక్టర్ మీద కమాండ్ పెరుగుతుంది.

మీరు డైలాగ్స్‌లో సపరేట్‌గా ఒక డిక్షన్ సృష్టించుకున్నారు.. దానికోసం ఎలాంటి ప్రాక్టీస్ చేస్తుంటారు?
ముఖ్యంగా యంగ్‌స్టర్స్ ఆ డైలాగ్ డిక్షన్‌ని చాలా ఎంజాయ్ చేస్తున్నారు. వాళ్ళ కోసం నేను సపరేట్‌గా కేర్ తీసుకుని చేస్తున్నాను. వీలైనంతవరకు ప్రేక్షకుల్ని నవ్వించాలనేది నా ఉద్దేశం.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర





టాలీవుడ్‌లో ఫేడ్ అవుట్ అయిన హెబ్బా పటేల్ ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. రీసెంట్‌గా కలర్‌ఫుల్ దుస్తులు వేసుకొని దిగిన ఫోటోలతో పాటు ఆమె పోస్ట్ చేసిన కామెంట్ నెటిజన్లను తెగ ఆకట్టుకుంటోంది. రీసెంట్‌గా వైలెట్ కలర్ డ్రెస్‌లో సాఫ్ట లుక్‌తో ఫోటోలకు ఫోజులిచ్చింది. ఈఫోటోలకు నెటిజన్లు మంచి కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు. చాలా ట్రెడిషనల్‌గా ఉన్నారంటూ ఒక అభిమాని నన్ను పెళ్లి చేసుకుంటావా అంటూ మరో నెటిజన్ కామెంట్స్ పోస్ట్ చేస్తున్నారు. ‘ఓదెల రైల్వే స్టేషన్’ లాక్‌డౌన్ టైమ్‌లో తీసిన ఓటీటీ సినిమా. అది ఊహించని విజయాన్ని సాధించింది. సినిమా చేసేటప్పుడుకానీ. స్ట్రీమింగ్ అయి ప్రేక్షకాదరణ పొందుతున్నప్పుడుకానీ.. భవిష్యత్తులో దీనికి ఇంత గ్రాండ్ స్కేల్‌లో సీక్వెల్ వస్తుందని మేం ఎవ్వరం అనుకోలేదు అంటూ హెబ్బా ఇటీవలె జరిగిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఓ విధంగా ఇది మాఅందరికీ ఊహించని అదృష్టం.’ అని హెబ్బాపటేల్ అన్నారు. నాగ సాధువుగా మిస్టరీ ఎనర్జీతో కూడిన పాత్రలో తమన్నా నటించిన చిత్రం ‘ఓదెల 2’.

ఓటీటీ హిట్ ‘ఓదెల రైల్వేస్టేషన్’ చిత్రానికి ఇది సీక్వెల్. హెబ్బా పటేల్, వశిష్ట ఎన్.సింహా ముఖ్య పాత్రధారులు. దర్శకుడు సంపత్ నంది సూపర్‌విజన్‌లో అశోక్ తేజ దర్శకత్వం వహించారు. ‘ఓదెల రైల్వే స్టేషన్’కీ ఈ సినిమాకు అస్సలు సంబంధం లేదు. ఫస్ట్‌పార్ట్ అవుట్ అండ్ అవుట్ మర్డర్ మిస్టరీ. ఇదేమో సూపర్ నాచురల్ థ్రిల్లర్. ‘ఓదెల’కంటే ఇది మచ్ బిగ్గర్. ఆడియన్స్‌కి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే అద్భుతమైన ఎలిమెంట్స్ ఉంటాయి అని అన్నారు.

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర
శుక్రవారం మే 9 2025











నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
చిత్ర

